దీనస్థితిలో ఉప్పల్ చెరువు

ఉప్పల్ చెరువు నానాటికీ దీనావస్థలోకి చేరుకుంటున్నది. వ్యర్థాలతో, నాచుతో, పిచ్చి మొక్కలతో, చెత్తాచెదారం తో దుర్గంధం వెదజల్లుతున్నది. ఉప్పల్ చెరువు ఉంటే ఆ ప్రధాన రహదారి లో రాగానే వాహన దారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సరైన చర్యలు తీసుకొని ప్రభుత్వం ఉప్పల్ చెరువును సంరక్షించి సుందరీకరించాలని ఉప్పల్ వాసులు కోరుతున్నారు.

ఖద్దరు వర్సెస్ ఖాకీ!

- పోలీసు అధికారులపై నేరుగా ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు
- మొన్న దానం... నిన్న సీఎం రేవంత్... నేడు మధుయాష్కీ...
- సీఎం నుంచి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరకు ఇదే వరుస
- గతంలోనూ ఓ పోలీసు ఉన్నతాధికారిపై సీఎం ముందు మంత్రి అలక

ఖద్దరు.. ఖాకీ... సాధారణంగా రెండూ కలిసే ఉంటాయంటరు. కానీ తేడా వస్తే ఖాకీ బయటికి తెల్వకుండా స్విచ్ నొక్కుతాడు! ఖాకీ లబోదిబోమని బహిరంగంగానే విరుచుకుపడతాడు. గత కొంతకాలంగా రాష్ట్రంలో... మరీ ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పలుచోట్ల ఖద్దరుకు... ఖాకీకి పడటం లేదు. తెర వెనక మతలబేమిటో ఎవరూ చెప్పరు. కానీ మీడియా ముందు ఖాకీలపై ఖద్దరు తరచూ విరుచుకుపడుతుండటం కనిపిస్తున్నది. ఇవి పైకి కనిపిస్తున్నయే... మరి తెర మీదకు రాని ఖద్దరు-ఖాకీల కోల్డ్‌వార్ ఇంకెన్ని చోట్ల బయట పడనున్నాయనేది చర్చనీయాంశంగా మారింది.

- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ):

ఎవరిది తప్పనేది దేవుడెరుగు... కానీ ఇటీవలికాలంలో అధికార పార్టీ వర్సెస్ పోలీసు ఉన్నతాధికారుల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల ఇవి ముదిరి ఆరోపణలదాకా వస్తున్నాయి. కొంతకాలం కిందట ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైడ్రా తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గురుబ్రహ్మనగర్ బస్తీలోని గుడిసెల విషయంలో వివాదం నెలకొంది. ఆపై వివాదం కాస్త సద్దుమణిగినట్లు కనిపించినా... హైడ్రాపై మాత్రం దానం తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానంటూ పదేపదే చెబుతున్నారు. ఇదే విషయంలో ఒక పోలీసు ఉన్నతాధికారి సుమోటాగా కేసు నమోదు చేశారంటూ దానం ఆయనపై విరుచుకుపడ్డారు. 'ఇలాంటి అధికారులు వచ్చిపోతుంటారు... అక్కడ పని చేయడం ఇష్టం లేక ఇట్ల చేస్తే, అక్కడి నుంచి తీసి మంచి పోస్టు ఇస్తరని అనుకుంటున్నరు..' అని పేరు చెప్పేందుకు నిరాకరించారు. సదరు ఉన్నతాధికారిపై స్పీకర్‌కు ప్రివిలేజ్ మోషన్ కూడా ఇస్తానన్నారు. అనంతరం కొన్నిరోజుల కిందట చింతల్‌బస్తీలో ట్రాఫిక్ పోలీస్-జీహెచ్ఎంసీ సంయుక్తంగా రోప్ కింద రోడ్డు ఆక్రమించి చేపట్టిన వంద కుపైగా నిర్మాణాలను కూల్చివేశారు. అనుకోకుండా అక్కడికి వచ్చిన దానం ట్రాఫిక్ విభాగానికి చెందిన ఒక పోలీసు అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. కానీ ఫలితం లేకపోయింది. చివరకు దావోస్ పర్యటనలో ఉన్న సీఎం వచ్చని తర్వాత మాట్లాడుదాం... అప్పటివరకు ఆగండి! అన్నా పోలీసులు వినిపించుకోలేదు. కూల్చివేతలు పూర్తి చేశారు. దీంతో ఈ విషయంలోనూ పోలీసులకు దానంకు మధ్య కోల్డ్‌వార్ ఇంకా కొనసాగుతున్నట్లుగా తెలిసింది.

గంటల వ్యవధిలోనే తీవ్ర ఆరోపణలు...

ఇటీవల ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సివిల్ సర్వీస్ అధికారులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఐపీఎస్‌లు శిక్షణ సమయంలోనే పోలీస్ స్టేషన్లలో సెటిల్‌మెంట్లు చేస్తున్నారంటూ వ్యాఖ్యానించడం గమనార్హం. సీఎం ఈ వ్యాఖ్యలు చేసిన గంటల వ్యవధిలోనే మూడు రోజుల కిందట టీపీసీసీ టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, కాంగ్రెస్ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మధుయాష్కీ ఎల్బీనగర్ డీసీపీపై నేరుగా ఆరోపణలు చేశారు. గాంధీభవన్‌లోనే మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ ఎల్బీనగర్ డీసీపీ భూ వివాదాల సెటిల్‌మెంట్లు చేస్తున్నారని, అసలు భూ వివాదాల్లో పోలీసులకేం పని? అని నేరుగా ప్రశ్నించారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లానన్న ఆయన... మారితే మంచిది లేకుంటే చర్యలు తప్పవంటూ హెచ్చరించడం గమనార్హం. కాగా ఈ సందర్భంగా గతంలో ఖద్దరు-ఖాకీ మధ్య నెలకొన్న ఓ వివాదంపై కూడా చర్చ జరుగుతుంది. శివారులో ఒక భూ వివాదానికి సంబంధించి మంత్రి ఒకరు పోలీసు ఉన్నతాధికారికి ఫోన్ చేసి... మన వాళ్లే వస్తారు, కాస్త సహకరించండి అని కోరినట్లు తెలిసింది. దీంతో సదరు పోలీసు ఉన్నతాధికారి తాను భూ వివాదాన్ని సెటిల్ చేయనని ఖరాకండిగా చెప్పినట్లు సమాచారం. దీంతో సదరు మంత్రి కోపంతో 'మంత్రి చెప్పినా వినరా?' అని పరోక్షంగా ధమ్కీ ఇవ్వడంతో తాను బదిలీకి సిద్ధంగా ఉన్నానని కూడా పోలీసు ఉన్నతాధికారి తెగేసి చెప్పడంతో వెంటనే మంత్రి ఫోన్ కట్ చేయక తప్పలేదని తెలిసింది. ఆ సందర్భంగానే ఈ విషయాన్ని అమాత్యులు సీఎం దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు ప్రచారం జరిగింది.

కుటుంబ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లు

నిధులు కేటాయించి.. మమ్మల్ని ఆదుకోరూ

ఎన్ఐఆర్‌డీపీఆర్ ఉద్యోగుల నిరసనలు

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి18: కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్‌డీ పీఆర్)కు నిధులు కేటాయించి, ఆ సంస్థ స్వయం ప్రతిపత్తిని కాపాడాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ప్లకార్డులతో ఆందోళన నిర్వహించారు. 60 ఏండ్ల క్రితం ఢిల్లీతో పాటు హైదరాబాద్‌లో ఏర్పాటైన ఈ సంస్థ ప్రధానంగా గ్రామీణ ప్రాంత వాసులకు అనేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టి ప్రత్యక్షంగా.. పరోక్షంగా అభివృద్ధికి తోడ్పాటునందించిందన్నారు. దాదాపు 170 ఎకరాల్లో క్యాంపు కార్యాలయాలు ఉన్నాయని.. పీఆర్ఐ కార్యకర్తలు, బ్యాంకర్లు, ఎన్జీవోలు, జర్నలిస్టులు.. ఇలా మొత్తం 222 మంది ఉద్యోగులు, 300 మంది పెన్షన్‌దారులు రోడ్డున పడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని అకాడమిక్ అసోషియేషన్, ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫెన్షనర్ అసోషియేషన్ నాయకులు మని, నాయకులు అరవింద్ యాదఫన్, మురళి, అమర్ సింగ్, రాజ్‌కుమార్‌తో పాటు దాదాపు 250 మంది పాల్గొన్నారు.

మల్లేపల్లి ఐటీఐలో జాబ్ మేళా

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పనాధికారి వందన తెలిపారు. అపోలో ఫార్మసీలో వంద ఉద్యోగాలకు ఈ నెల 20న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8328428933 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

రంజాన్ మాసంలో మల్కాజ్గిరి లో ముస్లింలకు నైట్ షాపింగ్‌ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి

రంజాన్ మాసంలో నైట్ షాపింగ్ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి , ఫిబ్రవరి 18 : రంజాన్ మాసంలో మల్కాజిగిరిలో ముస్లింలకు నైట్ షాపింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన రంజాన్ పై సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే మర్రి పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెలాఖరున ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముస్లింలు ఉపవాస దీక్షలు కొనసాగించేలా మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరాల్లో అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. పారిశుధ్య సిబ్బంది కూడా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కోరారు. పాత నగరంలో ఏర్పాటు చేసినట్టుగా మల్కాజిగిరిలో కూడా రాత్రి సమయాల్లో షాపింగ్‌కు సముదాయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేస్తున్న చాడ వెంకట్ రెడ్డి, టూరిజం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమౌళి

టూరిజం కార్మికులను పర్మినెంట్ చేయాలి

హిమాయత్ నగర్, ఫిబ్రవరి18: టూరిజం సంస్థలో 24 ఏండ్లుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పని చేసే 170 మంది కార్మికులను పర్మినెంట్ చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులతో కలిసి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును సచివాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి మాట్లాడుతూ ఏండ్ల తరబడి సంస్థను నమ్ముకుని చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించారని.. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు సాంబ శివరెడ్డి, రమేష్ బాబు, నాసర్ అలీ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

17 నామినేషన్లు ఓకే..

ఈ నెల 25న జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక

సిటీబ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ స్థాయి సంఘం ఎన్నికల కోసం దాఖలైన నామినేషన్ల పరిశీలన పూర్తైంది. మొత్తం 17 నామినేషన్లు అర్హత సాధించినట్లు మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులు ప్రకటించారు. ఈ నెల 21న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా.. అదే రోజు బరిలో ఉండే అభ్యర్థుల ప్రకటనను అధికారులు విడుదల చేయనున్నారు. 17 మంది బరిలో ఉంటే మాత్రం ఈ నెల 25వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్, ఆ తర్వాత కౌంటింగ్ ఉంటుంది. అయితే బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా..చివరి నిమిషంలో ఉపసంహరించుకునే అవకాశాలు కనబడుతున్నాయి. ఈ ఎన్నికల ప్రక్రియకు బీజేపీ దూరంగా ఉండడం గమనార్హం.

బాలాజీ దర్శన్‌లో కుళ్లిన ఆహారం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలు హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. అశోక్‌నగర్ క్రాస్‌రోడ్‌లోని జవహర్ నగర్‌లో బాలాజీ దర్శన్‌లో మంగళవారం ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. అల్లం, కొబ్బరి చట్నీలకు సరైన కవర్లు లేకుండా తెరిచి ఉంచినట్లు గుర్తించారు. ఫ్యాన్ పూర్తిగా జిడ్డుగా ఉండడం, ఫ్లోరింగ్, వాషింగ్ ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడం, పిండి వంటలు, పెరుగు అన్నం రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయడం, వాటర్ ఫిల్టర్ దిగువన దుమ్ము, డిస్ ప్లే ఏరియా వద్ద డ్రైయిన్ తెరిచి ఉండడం, టమోటాలు, బంగాళదుంపలు, బెండకాయలు, ఉల్లిపాయలు వంటివి కుళ్లిపోయినట్లు గుర్తించారు. మలబార్ పరోటా గడువు ముగిసినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవడంలో ఎస్టేట్ విభాగం నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నది. గజం స్థలానికి రూ.1 అద్దె చెల్లిస్తోన్న అంతా బాగుందనుకుంటున్న సమయంలో పాత వంతెనకు పగుళ్ళు ఏర్పడటంతో వాటిని తొలగించి కొత్తగా నిర్మించాలని నిర్ణయించారు.

ట్రాఫిక్ చిక్కులు..

ఆర్‌టీసీ క్రాస్ రోడ్డు-ఇందిరాపార్కు- ట్యాంక్ బండ్ మార్గంలో ఉన్న అశోక్ నగర్ వంతెన వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నది. ఆర్‌టీసీ క్రాస్ రోడ్డు నుంచి ఇందిరాపార్కు, ట్యాంక్‌బండ్ వరకు డివైడర్‌తో కూడిన విశాలమై రోడ్డు ఉండగా కేవలం అశోక్‌నగర్ వంతెన వద్ద మాత్రమే రోడ్డు ఇరుకుగా ఉండటమే ఈ సమస్యకు కారణంగా తెలుస్తున్నది. రెండు వైపులా నిత్యం పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు సాగుతుండగా ఇక్కడి బ్రిడ్జి వద్దకు రాగానే అతితక్కువ వేగంతో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో రెండు వైపులా నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తుతుంది.

ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి..

మల్కాజిగిరి, ఫిబ్రవరి 18 : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం చైర్మన్ శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం అల్వాల్ చౌరస్తాలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, గుర్తింపు కార్డులు, బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు 33 జిల్లాలో పోస్టు కార్డు ఉద్యమం చేపట్టామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గుండు దయానంద్, మల్కాజిగిరి ఫోరం అధ్యక్షుడు కృష్ణ , కొండ స్వామి, బాబు, పోచన్న , అనిల్ , ఆనంద్, అనంత, లక్ష్మి, నస్రిన్,శోభ పాల్గొన్నారు.

అర్చకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 18(నమస్తే తెలంగాణ): ప్రభుత్వ ఉద్యోగులుగా ఆలయ అర్చకులను గుర్తించాలని, ఈ మేరకు దేవాదాయ శాఖలో చట్ట సవరణ చేయాలని హరిహర అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీరంగం గోపి కృష్ణమాచార్య డిమాండ్ చేశారు. హరిహర అర్చక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సుచిత్రలోని మూడుగుండ్ల దేవాలయంలో అధ్యక్షుడు శ్రీరంగం గోపి కృష్ణమాచార్య అధ్యక్షతన అర్చకులపై జరుగుతున్న దాడులకు సంబంధించి చర్చించడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై అవలంభించాల్సిన విధానంపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులపై దాడి జరిగినప్పుడు వర్తింపజేసే 353 సెక్షన్‌ను, అర్చకులపై దాడి జరిగినప్పుడు సైతం ఇదే సెక్షన్ వరిచేలా చట్ట సవరణ చేయాలని తీర్మానం చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో శివస్వామి సోను దివేది, రఘునాథ ఆచార్యులు, పరుశరామ్ శర్మ, కులకర్ణి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

దవాఖానలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలో వైద్య సేవలందించే అన్ని ప్రైవేట్ దవాఖానలు, క్లినిక్ లు, ల్యాబ్ లు డాక్టర్లు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకొని నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్ లో మంగళవారం ప్రైవేట్ దవాఖానలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఫిజియోథెరపీ, ఎక్స్‌రే, స్పీచ్ థెరపీ, ఆయుష్ క్లినిక్ ల మెడికల్ డైరెక్టర్లు యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత కలిగిన డాక్టర్లు మాత్రమే వైద్యం చేయాలని , రోగులకు సరైన వసతులు కల్పించాలని సూచించారు. రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయకూడదని అన్నారు. ఏటా తమ సర్వీసు రేట్లు సమర్పించాలని, వాటి ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పీసీ పీఎన్డీటీ యాక్ట్, ఎంటీపీ యాక్ట్స్, రోగసీ చట్టంపై అవగాహన కలిగి, చట్ట పరిధిలోని నిబంధనలు పాటిస్తూ దవాఖానలు నిర్వహించాలని ఆదేశించారు. చట్టాలను, నిబంధనలను ఉల్లంఘించిన ప్రైవేట్‌దవాఖానల పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆటిజం, వెల్ నెస్ సెంటర్లు, బరువు తగ్గిస్తామని, స్పీచ్ థెరపీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వీరందరూ రిజిస్టర్ చేసుకోవాలని పరిధి దాటి వైద్యం చేస్తేతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆశ్రీతరెడ్డి, సదుపాయకర్తలు శ్రీమతి కల్పనా తోరన్, ప్రొఫెసర్ రవికిరణ్ శర్మ చట్టాలపై కల్పించారు. కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కన్వీనర్, సెక్రటరీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జే వెంకటి, మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ మినహాజ్ నస్రబాది, తానా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సురేష్ గౌడ్, డాక్టర్ నౌ నిహాల్ సింగ్, డాక్టర్ మంజులరావు, నిరంజన్ రెడ్డి, డాక్టర్ సాయి కాంత్, డాక్టర్ తుకారం రాథోడ్, డాక్టర్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హై లైఫ్‌లో హెబ్బా పటేల్ సందడి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): హైటెక్ సిటీలోని నోవాటెల్‌లో హైలైఫ్ బ్రైడ్స్ ఎగ్జిబిషన్ మంగళవారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు ఈ ప్రదర్శన జరగనుంది. వివిధ రకాల బంగారు, వెండి అభరణాలతో పాటు పండుగ, పెండ్లి దుస్తులులతో పాటు వివాహ డిజైనెర్‌లు, ఫ్యాషన్ లేబుల్‌లు వంటి ఉపకరణాలను ప్రదర్శించారు. సినీ నటి హెబ్బా పటేల్ ఎగ్జిబిషన్ ప్రారంభానికి హాజరై సందడి చేశారు. అత్యంత ప్రియమైన , ఇష్టమైన అతిపెద్ద ఎగ్జిబిషన్ బ్రాండ్ అయిన హైలైఫ్ ఎగ్జిబిషన్ వివాహ వైబ్ తీసుకురావడానికి సిద్ధంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. నేడు, రేపు కూడా నోవాటెల్‌లో ప్రదర్శింపబడుతుందని పేర్కొన్నారు.

అంబర్‌పేట ఫ్లైఓవర్ మరింత ఆలస్యం!

మందకొడిగా సాగుతున్న భూసేకరణ

క్షేత్రస్థాయిలో పర్యటించిన కమిషనర్ ఇలంబర్తి

భూసేకరణ వేగవంతం చేయాలని ఆదేశం

అంబర్‌పేట ఫ్లై ఓవర్ వద్ద మంగళ వారం పనులు సమీక్షిస్తున్న కమిషనర్ ఇలంబర్తి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ) : జాతీయ రహదారులు రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో గోల్నాక నుండి అంబర్ పేట్ వరకు సుమారు రూ. 335 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడం మరింత ఆలస్యం కానుంది. ఫ్లైఓవర్ పనులను ఏళ్ల తరబడి నిర్మాణం జరుపుతూ కేంద్రప్రభుత్వం విపరీతమైన జాప్యం చేస్తుండగా.. అందుకు చేయాల్సిన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తూ వస్తున్నది. దీంతో అంబర్‌పేట వాసులకు ప్రధాన మార్గంలో ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు.

సర్వీస్ రోడ్డు పనులు ఆగిపోయి..

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులు 2018లో ప్రారంభమయ్యాయి. 2023 కల్లా పూర్తి కావాల్సి ఉంది. కానీ కేంద్ర ప్రభుత్వ అజమాయిషీ కొరవడడంతో నత్తకు నడకలు నేర్పుతున్నట్టుగా నిర్మాణ పనులు సాగుతున్నాయి. అయితే ఇదే సమయంలో.. సివిల్ వర్క్స్ తుది దశకు చేరుకున్న సర్వీస్ రోడ్డుకు మాత్రం భూ సేకరణ సమస్య తొలగడం లేదు. ఈ నేపథ్యంలోనే భూసేకరణకు అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు.

వేగం పెంచండి

ఫ్లైఓవర్‌కు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంగళవారం ఉదయం జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. ఆర్ అండ్ బి జాతీయ రహదారి శాఖ ఎస్ఈ, జీహెచ్ఎంసీ అడిషనల్ జోనల్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఫ్లైఓవర్‌కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఫ్లైఓవర్‌కు సంబంధించిన సివిల్ పనులు పూర్తయ్యాయని, సర్వీస్ రోడ్డు వేసేందుకు వివిధ ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత పనులను కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ శాఖ ఎస్ఈ ధర్మారెడ్డి..కమిషనర్‌కు వివరించారు. గోల్నాక నుండి అంబర్ పేట్ వరకు అక్కడక్కడ అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను కమిషనర్ పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి కోసం తాము సహకారం అందిస్తామని ముస్లిం కమ్యూనిటీ పెద్దలు ఈ సందర్భంగా కమిషనర్‌కు చెప్పారు. కొన్ని భాగాల నిర్మాణానికి కోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో సంబంధిత పనులను కొనసాగించాలని కమిషనర్ ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న భూసేకరణ పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు, రఘుప్రసాద్, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డీసీ దివాకర్, జోనల్ ఎస్ఈ రత్నాకర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ దివాకర్, ఈఈ తదితరులు పాల్గొన్నారు.

అద్దెలు దారి మళ్లించి.. ఖజానాకు గండి

జీహెచ్ఎంసీ ఎస్టేట్ విభాగంలో అక్రమాలు

రూ. కోటికి పైగా నిధులు స్వాహా

ఒకరిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్న అధికారులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీ ఎస్టేట్ విభాగంలో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. లీజు దందాలోనే కాదు.. అద్దెల రూపంలో భారీ గానే సంస్థకు కన్నం వేసిన ఘటన బయటకు పొక్కకుండా ఉన్నతాధికారులు జాగ్రత్త పడుతుండడం పట్ల ఎస్టేట్ విభాగంలో ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతున్నది. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న ఎస్టేట్ విభాగంలో అవినీతి, అక్రమాలు చర్చనీయాంశంగా మారాయి. ఏళ్ల తరబడి లీజు గడువు ముగిసినా వాటిని స్వాధీనం చేసుకోవడంలో ఎస్టేట్ విభాగం నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నది. గజం స్థలానికి రూ.1 అద్దె చెల్లిస్తోన్న లీజు ఒప్పందాలు నేటికీ యథాతథంగా కొనసాగుతున్నాయి. అజాద్ (మోతి) మార్కెట్ లీజుల గడువు ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. రూ.కోట్లాది రూపాయల మేర జీహెచ్ఎంసీ ఖజానాకు గండిపడుతున్నా ఎస్టేట్ విభాగం అధికారుల్లో చలనం కరువైంది. ఈ క్రమంలోనే మున్సిపల్ మార్కెట్లు, కాంప్లెక్స్‌లతో పాటు సంస్థ ప్రధాన కార్యాలయం, ఇతర జోనల్ కార్యాలయాల్లోని 14 యూనియన్ కార్యాలయాలతో పాటు 2300 షాపులకు లీజు గడువు ముగిసినట్లు గుర్తించి నోటీసులు జారీ చేశారు. తాజాగా సికింద్రాబాద్ జోనల్ పరిధిలో భారీ అవినీతి, అక్రమాలు జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. జోనల్ పరిధిలో దాదాపుగా 300 షాపులు ఉండగా..వీటి నుంచి ఏడాది రూ. 20-25 లక్షల మేర ఆదాయం అద్దె రూపంలో సంస్థ ఖజాన